సాహితీస్రవంతి

కథానిక

చివరి నావ

శ్రీ ఉప్పులూరి సత్యనారాయణ

ఉరిశ్రీ ఎవరి నోటవిన్నా ఒకటే మాట "పాపం! రావిచెట్టుక్రింద రాత్రి గారివానకు జంగం మంగమ్మ తచ్చిపోయింది" అని. చిన్న పెద్ద అంతా వెళ్ళి చితగా చూసి వస్తున్నారు తమకు తెలిసినంతవరకు జంగం మంగమ్మ ఎంతమందిదో ప్రతివాళ్ళు వివరించి ఎదుటి వాళ్ళతో చెప్పుతున్నారు.

అప్పుడే నిద్రలేచి దుస్సటి కప్పుకుని వీధి అరుగుమీదికి వచ్చిన మల్లయ్య ఈ వార్త విని అదిరిపడి "ఎంత పని జరిగింది" అన్నాడు. పొద్ద అప్పుతుందాపనుకున్నా ఏరుపు ఆగడం లేదు. కప్పుకున్న దుస్సటి ఇంట్లోకి విసిరేసి గోదారిగట్టుక్రింద రావిచెట్టుదగ్గరకువరుగెత్తాడు.

రావిచెట్టు మొదట్లో చిరుగుల దాసమీద కళ్ళు తేలేసివడివుంది. ఆ చూపులు ఆకాశంలో ఎక్కడికో కేంద్రీకరించి జడియున్నాయి. ఇక ఎప్పుడూ తన భూమి మీదికి తిరిగి రాదు, ఈ ప్రపంచంపే చూడనన్నట్లు.

ఆ ప్రక్కనే వంది వడలిన మూడు రాళ్ళ పొయ్యి, తలక్రింద పాత బట్టల మూట, రావిచెట్టు కొమ్మకు వ్రేలాడదీసిన ఉట్టిమీద మూడు కుండలు, ఒక చిన్న తుక్కపిల్ల తనకాకు బుట్టలో చిన్న దక్కి. ఆనవ బుర్రతోవేసిన కాంబుర తున్నాయి. ఇదే మంగమ్మ స్థిరాస్తి తరాస్తిన్నూ.

మల్లయ్య మంగమ్మను కౌగలించుకొని తలచుకుంటూ పరి పరి ఏడ్చాడు. తన కన్నతల్లి తచ్చిపోయినప్పుడు కూడా మల్లయ్య అలా ఏడవలేదు. మల్లయ్య అలా తలచుకుని తలచుకుని ఏడుస్తుంటే అక్కడచేరిన ఆడంగులు వెనక్కు తిరిగి కొంగు అడ్డం పెట్టుకొని నవ్వుకున్నారు కూడాను. మనలోకి మల్లయ్యను గట్టిగా కూకలువేశారు. అయినా మల్లయ్య ఏడుపు మానలేదు. ఊళ్ళో మంగమ్మ తచ్చిపోయినదానికంటె మల్లయ్య ఏడవటం గురించి వింతగా చెప్పుకోవటం మొదలెట్టారు.

బారెడు ప్రొద్దెక్కేసరికి రావిచెట్టు క్రింద చేరినజనం ఒక్కొక్కళ్ళు వెళ్ళిపోయారు. ఇక మల్లయ్య తుక్కపిల్ల మిగిలారు. జనం వెళ్ళిపోగానే మల్లయ్య ఏడవటం మానేశాడు. ప్రక్కనే పన్న మట్టిదిబ్బమీద కూచుని ఆలోచనలో పడ్డాడు.

రాత్రి మంగమ్మ పోయేటప్పుడు జగర మనుష్యులంటే ఏమిచెప్పాపోనో! ఎంతవాడ కడిందో! ఏడ్వనా చెప్పడానికి ప్రక్కన మనుషులంటేగదా...నోరులేని తుక్కపిల్ల మాత్రం వుంది. అదేం చెప్పతుంది? అర్ధరాత్రివానగాలిలో ఒంటరిగా రావిచెట్టు క్రింద దిక్కులేని దానవు తచ్చింది. చివరికి మంగమ్మ బ్రతికున్నప్పుడు ఎంతమందికి ఉపకారంచేసింది. కాంబుర మీటి గొంతుకు సవరించుకొని పాడుతుంటే ఎంత హాయిగా వుండేది. యక్షగానమేమిటి? ఎన్ని రకాల పాటలు, ఎన్నివీరగాథలు, పుణ్యకథలు, కావ్యకథలు, లక్ష్మమ్మ కథ, దాలవాగమ్మ కథ ఒకటేమిటి అన్నీ కథలూను. పాడి విని విస్తూంటే ఎంత బాగుండేది .. అప్పుడు జనమంతా చుట్టూకూచుని 'ఒహోహో, భలేభలే' అని తెగమెచ్చుకుంటూండేవాడు. ఏమను కొని ఏమిలాభం? తచ్చి పోయేటప్పుడే దగ్గర ఒక్కళ్లూ లేరు.

మల్లయ్య దిబ్బమీద కూచుని గోదారివేపే చూస్తూ వెనకటి సంగతులన్నీ జ్ఞాపకం తెచ్చుకొంటున్నాడు. తుక్కపిల్ల తనకు మంగమ్మ తరువాత ఈ మల్లయ్యే చుట్టరుని వసిగట్టిందో ఏమిటో మల్లయ్య ఒళ్ళో వెచ్చగ కూచుని మంగమ్మ శవంవేపే చూస్తోంది.

* * *

మల్లయ్య అరువేలల పిల్లాడప్పుడే మొదటి సారిగా మంగమ్మ ఊరొచ్చింది. ఆ యేడే అర్భుదకార్తి దాటినా వానచుక్క ఊడిపడ్డేదు. జనమంతా వైర్తిత్తినట్లు ఆకాశంవేపే తలలు పైకెట్టి చూస్తున్నారు. ఎక్కడా మబ్బు తునక కరికానికికూడా కనిపించటంలేదు దుక్కిదున్ని విత్తనాలు నాటవలసిన రోజులు దాటిపోతున్నాయి. కార్తె దాటితే మొక్కయినా మొలవదు. వ్యవసాయన్నులు ఎక్కడివక్కడే పడేయస్తున్నారు. ఊళ్లో జనమంతా ఆమ్మోర్లకు మొక్కేడు. జాతరలు చేసేడు. కప్పను పట్టుకొని ఊరేగించారు. ఇన్నిచేసినా ఒక్కచినుకైనా ఊడిపడలేదు.

యక్షగానాలు పాడిస్తే వానలు కురుస్తాయని ఊళ్ళో జనానికి నమ్మకం. నాలుగు క్రోసులు ఏరుగట్టువెంట నడుచుకుంటూ వెళ్ళి కొన్నూరు అవతలనుంచి జంగం మంగమ్మను తీసుకొచ్చి యక్షగానాలు పాడించి కథలు చెప్పించారు. మూడు రోజులు గడవకుండానే కుండపోతగా వానలు కురిసాయి. చెరువులు చేలు నిండిపోయాయి. దీనితో జంగం మంగమ్మకి ఆమూళ్ళో చెప్పలేనంత ఆదరణ దొరికింది మంగమ్మంటే ఆ వూళ్ళో జనం ఎంతో అభిమానం చూపించారు .రావిచెట్టు క్రింద పాకేసి అక్కడే వుండిపోమ్మన్నారు.

మల్లయ్య కప్పుడు అరోజు తల్లి పాలు దాలక నీరసించిపోయి రొమ్ములతోను చాపుకు సిద్ధంగా వున్నాడు. ఒకరోజున జంగం మంగమ్మ వీధినిబోతూ ఉంటే మల్లయ్యనుచూచి దటుక్కున వెనక్కు తిరిగి ఇంట్లో కొచ్చింది. మల్లయ్యతల్లి మంగమ్మకు దానపకటి కూర్చోబెట్టింది చంకలో పిల్లాడిని తీసుకొని తెగముద్దులాడింది .ఒక్క క్షణంలో మల్లయ్యంటే మంగమ్మకు ఎంతో అభిమానం ఏర్పడింది

వరిగ్గా ఆరు నెలలక్రిందట కొమ్మారుగో ఉండగా కలరావొచ్చి మంగమ్మ మొగుడు తచ్చిపోయాడు. అప్పటికి మంగమ్మ కడుపుహేను రోజుల పిల్లాడిని ఒళ్ళో వేసుకుంది. తరువాత రెండురోజులే ఆ పిల్లాడిక్కూడా ఇట్లోకి వదుగెత్తారు. మల్లయ్యను తల్లి తంకనేసుకొని ఇయటి కొచ్చింది. గుమ్మంలో మంగమ్మను చూచి ఈ నాటికైనా తిరిగొచ్చావు అదే పదివేలు అ టూ లోపలికి రమ్మని దాన వరచి కూర్చోమంది.

'బూచి వాడురా! మంగమ్మ. నీకు చిన్నప్పుడు పాలిచ్చి ప్రాణంపోసింది. ఇంతకాలం దొరెయ కథలు చెబుతుంది. మంగమ్మదగ్గరి కెల్తావా?" అని అ డించింది. మల్లయ్య కిక్కురుమనకుండా ఎళ్ళి మంగమ్మఒళ్లోదూరి వెచ్చగా కూర్చున్నాడు.

ఆ రోజు మొదలు రోజూ వచ్చిపోతూండేది మూడు రోజులలో మంగమ్మకు బాగా మాలిమయ్యాడు. ఎన్నో కథలు చెప్పింది పాటలుపాడి వినిపించింది. రానురాను వాడికి మంగమ్మ మా మూ లు మ నిషి కాదు ఒక అపూర్వవ్యక్తి అనిపించింది. ఆ చిన్న బుర్రలో మంగమ్మ ఒక చెరగని ముద్రగా పడింది. ఒకరోజున మంగమ్మను "మంగమ్మా! నీకు ఇన్నికథలు ఎలావచ్చు. ఎవరు నేర్పారు? అని అడిగాడు. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి మంగమ్మ ఇబ్బందిపడింది.

"నువ్వు ఊరూరు ఎందుకు తిరుగుతావు ఇక్కడే ఉండిపోరాదూ? అని అడిగాడు.

'నేను ఇక్కడే ఉండిపోతే మిగిలినఊళ్ళలో పిల్లలకు కథ లెవరు చెపుతారు"

ఆ మాట మల్లయ్యకు నిజమనిపించింది. తనలాగ అన్ని ఊళ్ళలో పిల్లలాంటారని, ఆ పిల్లలంతా మంగమ్మకోసం, మంగమ్మ కథలకోసం ఎదురుచూస్తుంటారనిపించింది. అన్ని ఊళ్లు తిరుగుతుంది అన్ని ఊళ్ళలో వింతలు చూసి వస్తుంది.మంగమ్మ కళ్ళు ఎంతమందిని, ఎంత పుణ్యం చేసుకున్నాయి మంగమ్మ బాగ్యం దరికి కావాలి. ఆ దరూ అభిమానిస్తాడు మంగమ్మ ఆ వూరు విడిచి ఏనాటికైనా వెళ్ళిపోతుందనే ఊహ కలగగానే మల్లయ్యమనస్సు చిమ్మచీకటి అయింది.

మల్లయ్య తయపడుతున్నట్టుగానే మూడు రోజులికి మంగమ్మ ప్రయాణం కట్టింది. పరుగు పరుగున రావిచెట్టు దగ్గర కెళ్లాడు. పిల్లలంతా మంగమ్మ చుట్టూచేరి "మళ్ళీ ఎప్పుడొస్తావు" అని అడుగుతున్నారు. మల్లయ్య ఒక్కమాటైనా మాట్లాడలేదు. మంగమ్మ నాపేపాట శక్తి తనకు లేదు. ఉంటే కూస్తూ తానెందు కూచుకుంటాడు?

మంగమ్మ రేపు దాటి వెళ్ళిపోయింది.

* * *

మంగమ్మ విడిచి వెళ్ళిపోయిన తర్వాత కూడా మల్లయ్య రావిచెట్టు దగ్గరే ఉండిపోయాడు. మంగమ్మ వదిలి వెళ్ళి పోయిన మూడు రాళ్ళ పొయ్యి నోరావలించుకొని చూస్తున్నట్టుని పించింది. గాలికి అటూ ఇటూ ఊగిసలాడే రావిచెట్టు కొమ్మలు వెయ్యి చేతులెత్తి వెళ్ళి పోతున్న మంగమ్మను పిలిచి ఏడుస్తున్నట్లనిపించింది. అక్కడొక్క క్షణంకూడా నిలబడకుండా పరుగెత్తు కెళ్ళి పోయాడు.

నాలుగు రోజులలో పిల్లలంతా క్రమంగా మంగమ్మను మరచిపోయారు. కాని మల్లయ్య మాత్రం ఆరోజు మొదలు దిగులుగా మోహం నేలారేసుకు తిరుగుతున్నాడు. ఇదికి వెళ్ళటం మానుకున్నాడు. రేపులో రావిచెట్టు దగ్గరికి పడేపడేవెళ్ళిచూసొస్తుంటాడు.తొన్నచేలల్లోనూ కంది చేలల్లోనూ. ఊసనియ్యం, కందికాయలు కొట్టుకొని తింటూ, ఆకాశంలోఎగిరే పక్షిలాగ స్వేచ్ఛగ తిరగసాగాడు. అందులో వాడికేదో సంతృప్తి. ఆనందం కలుగుతుంది.

మల్లయ్యతల్లి మల్లయ్యలో కలిగిన ఊ మార్పును కనిపెట్టి వెత్తి. వారు వాకుచుని నయాన భయాన చెప్పిచూచింది. కాని చార్లాకి రాలేదు.

* * *

మళ్ళీ పదిపన్నుకాలగర్భంలో కలిసిపోయాయి. నాగరికత పెరిగింది, పల్లెటూరులో ప్రజలంతా పట్నాలకో దగ్గరసంబంధం ఏర్పరచుకున్నారు. మల్లయ్య పెరిగి పెద్దవాడయ్యాడు.

ఒక రోజున మళ్ళీ జంగం మంగమ్మ తిరిగి వూరొచ్చింది. వెనకట్లాగా హంపారుగా లేదు. మునలితనం ఆవరించి శరీరమంతా ముడతలువడి తోళ్లు వ్రేలాడుతున్నాయి. ముఖంలో దిగులు ఏదో దిగులు. కొట్టొచ్చినట్లు కనబడుతూంది. ఊళ్ళో వాళ్ళెవరూ జంగం మంగమ్మను గురించి పట్టించుకోలేదా ఆ రోజు రాత్రి జంగం మంగమ్మ కథకు బ్రోతలే లేకపోయారు ఒక్క మల్లయ్య తప్ప. మంగమ్మకు నిరాదరణ కలిగినచోట మంగమ్మ మొక్కుకుణమైనానుంచోడు, ఆ మర్నాడేతెడుగుప్రయాణం కట్టింది. మల్లయ్యావెళ్ళొద్దనిబ్రతిమాలాడు ఎప్పుడూ తనయింట్లోనే ఉండిపొమ్మని బ్రతిమాలాడు. అయినా మంగమ్మ వినిపించుకోలేదు.

పొయంత్రం నీ రెండవేళ కుక్క పిల్లను వెంటపెట్టుకొనిసామానులతోసహావివరి నావెక్కి గోదారిదాటి వెళ్ళిపోయింది. మల్లయ్య చేసేది లేక కళ్ళనీళ్ళు పెట్టుకొని గోదారి దాటి వెళ్ళ పోతున్న జంగం మంగమ్మ వేపే చూస్తూ ఇవతలి ఒడ్డునే కూర్చున్నాడు. అలా నావ అవతలి ఒడ్డుకు చేరే వరకు చూశాడు.

వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ ఒక్కమాట మాత్రం అంది. ఎప్పుడో ఒకప్పుడు తన దగ్గరకు తిరిగివస్తానని.

* * *

ఒకనాటిరాత్రి ఊరంతా మాటుమణిగాక అన్నమాట ప్రకారం తిరిగొచ్చింది. రావిచెట్టు క్రింద పాకా వేసింది. ఆ రావిచెట్టును వదలి మరొకచోట పాకా వేయడానికి మంగమ్మ అత్మ ఒప్పుకోలేదు. రావిచెట్టు కొమ్మకు ఉట్టికట్టి మొదట్లో వక్కపరచుకొని నిద్ర కుపక్రమించింది. మంగమ్మ వక్కలో పల్లి కుక్క పిల్ల పెద్దగా మారింది.

నిద్రలో పీడకల కన్నట్లు ఒక్క సారి మూలిగింది. ఒక్క క్షణంపాటు మంగమ్మ కాళ్ళు చేతులు యెగిరెగిరి పడ్డాయి. అంతే జంగం మంగమ్మ సుఖనిద్ర దీర్ఘనిద్రగా మారిపోయింది. ప్రక్కలో కుక్కపిల్లకెవ్వుమని అరచింది. ఆ క్కడు వ్వు దిబ్బమీదికి ఎక్కి కూర్చుని ఆకాశంలో నక్షత్రాల్లోకి చూస్తూ ఏడుస్తూ కూర్చుంది.

తెల్లవారేముందు ఆకాశంలో దట్టంగా మబ్బులుపట్టి కుండపోతగా వర్షం కురిసింది. రావిచెట్టు ఏడుస్తున్నట్టు ఆకుల సందుల్లోంచి పిటిధారలు రాలి క్రిందపడ్డాయి ఒక్క రాలి చెట్టేకాదు ప్రకృతంతా మంగమ్మకోసం విలపించినట్లయింది ..

* * *

పొద్దు బాగా పైకెక్కింది. మల్లయ్య దిబ్బ మీదనుంచి లేచి ఊళ్లోకెళ్ళి నలుగు మనుష్యులను పిలుచుకొచ్చి గొయ్యి తవ్వించి మంగమ్మ శవాన్ని అతికిపారిగా కళ్ళచూసుకొని పాతిపెట్టింది టి ముఖం పట్టాడు కుక్క పిల్ల మల్లయ్య నడుసరించింది . . . . .

స్వీకారం

బాలసరస్వతి బుక్ డిపో
(కర్నూలు - మద్రాసు I)
వారి గ్రంథాలు :

లలితా సహస్రనామ స్తోత్రము	రు 1-00
శ్రీ వేంకటేశ సుప్రభాతము	25 పై.
భజగోవింద స్తోత్రము	25 పై
నీతి శాస్త్రము	37 పై.
శివ సహస్రనామ స్తోత్రము	50 పై.
ప్రాతఃస్మరణము	50 పై.
బాలల భారత, భాగవత కథలు (1. భాగాలు)	రు. 3-00

రచయిత : శ్రీ రావూరి భారద్వాజ.

గ్రంథ సమీక్ష

రసగంగాధరం

అనువాదం :
శ్రీ దరణికోట వెంకటసుబ్బయ్య,
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ,
హైదరాబాద్.

జగన్నాథ పండితరాయలు గొప్ప కవీ. మంచి అలంకారికుడూను. కవిత్వ తత్వం గురించి ఆయన వ్రాసిందే ఈ రసగంగాధరం, పండితరాయలు దీనిని అలంకారం జాగాలుగా (ఆనసములు) ప్రాయదానికి పుద్దేశించారు. మొదటి ఆనసం కావ్య మీమాంస పూర్తి చేశారు. అలంకారాలను వివరిస్తున్న రెండో ఆనసం కొంతవరకే వుంది. మిగిలిన గ్రంథం పూర్తిచేయనే లేదనుకోవాలి.

రసగంగాధరాన్ని సంస్కృతసాహిత్యంలో ఉత్తమ ప్రామాణిక గ్రంథంగా స్వీకరిస్తారు. అటువంటి ఉత్తమ ప్రామాణిక గ్రంథానికి శ్రీ దరణికోట వెంకటసుబ్బయ్యగారి అంధ్రానువాదం మన ముందు వుంది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారి ప్రచురణ అది.

కావ్యం అంటే ఏమిటి? దాని కవిత్వం ఏ మిటి? అంగాంగాలే మిటి? కావ్య రచనలో పాటించవలసిన రీతులేమిటి? శబ్దాలలో, భావాలలో, ప్రయోగవైచిత్రిలో పాటించవలసిన నియమాలేమిటి? అలంకారా లేమిటి? వాటి అవసరం వుందా? ఇంతకీ అసలు కావ్యం ప్రాయడం ఎందుకేమిటి? - మొదలయిన అనేకశాస్త్ర ప్రశ్నలు ఈనాట సవకవులనూ, సవ రచయితలనే కాదు, ఏనాటినుంచో ప్రతి కవినీ ప్రతి రచయితనూ వేధిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఎవరుకుడు సమాధానాలు చెబుతున్నారు. దానిమీద పూర్వపక్షం జరుగుతూనే వుంటుంది. పునరాలోచనలు, తర్కలు. ఈ విధంగా సుదీర్ఘకాలం సంస్కృత సాహిత్యరంగంలో పొగిన కవిత్వ మీమాంస, పండితరాయల రసగంగాధరలలో పరాకాష్ఠకు చేరింది. ప్రధానంగా అలంకార శాస్త్రాంగం సూక్ష్మవివేచనతో పొగిందాయి. యమకం, ఉపమాలంకారాల విశదీకరణతో మాత్రమే ప్రారంభమైన (భరతముని అలంకారశాస్త్రం పండిత రాయలవద్దకు వచ్చేసరికి సూటిఇరవయ్యారు అలంకారాలతో ఒక పెద్ద శాస్త్రంగా విస్తరించింది

జగన్నాథ పండితరాయల ప్రతిపాదనలను సిద్ధాంతాలను, ఆక్షేపణలను, దర్శలను శంకా - సమాధానాల రూపంలో వివరించి గ్రంథస్థ విషయాన్ని తెలుపటమే చెప్పే టందుకు శ్రీ దరణికోట వెంకటసుబ్బయ్యగారు ప్రయత్నం చేశారు.

కావ్య మీమాంస ఒక శాస్త్రం. శాస్త్రం కడవలన్నా, అవగతం చేసుకోవాలన్నా పాఠకుడికి కొంత పునాది వుండాలి. ఆ పరిమితిని మనం అర్థం చేసుకోవాలి. కాని, అనువాదం అన్నప్పుడు దాని ప్రయోజనం పైన చెప్పిన పరిమితికి కొంచెం ఆటూ ఇటూగా వున్నప్పుడే. శ్రీ వెంకట సుబ్బయ్యగారి అనువాదం సంస్కృతం దదివి అలంకార శాస్త్రంతో కొద్దో గొప్పో పరిచయం వున్నవారికే పుష్కలంగా కరంగా వుంటుంది. లేకుంటే ఏ విజ్ఞాన వద్దనో "పరిచయ" అవశ్యకం.

అన్ని శాస్త్రాల మాదిరిగానే అలంకార శాస్త్రం క్రమపరిణతి పొంది ది. వివిధ అలంకారికుల వివిధ మతాలు అంటూ వి టూటాలు అవన్నీ ఆ శాస్త్రంలో వచ్చిన వికాసాన్ని, విస్తృతిని తెలియజేస్తాయి. వాటినన్నింటినీ పాండిత్యప్రకర్షగమ్యతమేఅర్థంచేసుకోకూడదు

కావ్య ప్రకాశకా కాదుడు ముమ్మటుడు చెప్పిన కావ్యప్రయోజనాలనూ, రస గంగాధర కారుడు పండితరాయలు చెప్పిన వానినీ చూస్తే ప్రవర్తనాసాహిత్యం అని పెక్కిరితగా వుపయోగించే ప్రయోజనాత్మకతకూ, అలోకికానందజనకత్వాన నిరూపిత విషయిజకారుగానమనుకొనే అత్మాశ్రయతకూ, పర్యవసాన దిరకాలంగా ఏ విధంగా సాగుతూందో అర్థం చేసుకోవచ్చును.

యకసే, అర్థశ్రేయే-అన్యభాగాన్ని పండిత రాయలు కీర్తి-పరమాహ్లాద-గుణరాశి దేవకా ప్రసాదాలమగా వివరించేడు. ఇవి కావ్య రచనలో రచయిత కోరే ప్రయోజనాలు.

కావ్యం అన్నప్పుడు రచయితకే కాదు. పాఠకుడికికూడా ప్రయోజనం వుంది. దానిని ముమ్మటుడువిస్పష్టంగాఇదిమిద్ధపరిచేప్పేడు.

"ప్రచండవ్యవహారం తెలుపుతుంది మంచి చెడ్డలు చూపిస్తుంది. కాస్తగా కాకుండా మృదువుగా కర్తవ్యబోధ చేస్తూంది"అన్నాడు.

రసగంగాధర కారుడికిమన్నీ అంతగా చెప్పవలసిన ప్రయోజనాలిని వలేదు కనక ...ప్రసాదాద్యనేకప్రయోజనకంగాకావ్యాలు అటువంటి దోరణే కావ్య అనే ఏమిటనే ప్రశ్నకిచ్చిన సమాధానంలో ద్యోతకమవుతుంది.

"అదోషా, సగుణౌ, పాలంకారౌ శబ్దార్థౌ కావ్యం" అన్నాడు ముమ్మటుడు. శబ్దార్థౌ అన్న పదానికిచ్చిన విశేషణాలను గమనిస్తే మనం ఇప్పుడు "పారమ్ - కంటెంట్" అనే భావం ద్యోతకమవుతుంది. కావ్యరూపానికే కాకుండా ముమ్మటుడు విషయ వస్తువుకూడా ప్రాముఖ్యం ఇచ్చేడు అనుకోవాలి. అప్పుడే ఆయన యిచ్చిన కావ్య ప్రయోజనాలు నిష్ప స్తా యి. అదే మరో సందర్భంలో చెప్పేడు. కావ్య గుణాలను గురించి చెప్తూ అవి కావ్యాశ్రయం అయిన రసం వున్నప్పుడే దృశ్యాదివిత్తృత్తిజనకాలు అవుతాయన్నాడు

ఇదొక క్రమం.

రస గంగాధరకారుని వద్దకు వచ్చేసరికి కావ్య ప్రయోజనంతోపాటు కావ్య నిర్వచనం కూడా మారక తప్పదు

రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం - అంటాడు పండితరాయలు,

ప్రయోజనాను గుణంగానే కావ్య లక్షణం "తమర్థాన్ జనకభావనా విషయార్థ ప్రతిపాదక శబ్దత్వం"గా నిర్వచనం.

ఇదొక క్రమం.

దీని వెనక కావ్యం మీమాంస సందర్భంగా రూపొందిన అభిప్రాయ భేదం ఒక్కటేకాదు. కరడు కట్టి విగిసిపోయిన సాహిత్య రూపాల ప్రభావం కూడా దానిలో ప్రతిబింబిస్తూంది.

కావ్యంలో వుండవలసినరసం ఏమిటి? పాత్రలు ఏలావుండాలి? ఏవిధంగా వు ండాలి? పాత్రల గుణాగుణాలు, మాట్లాడే భావవరకు నిర్దిష్టం చేశారు. దీనికి వలికం ఒక్కటే, కావ్యవస్తు కల్పనలో కవికి స్వాతంత్ర్యంలేదు. పాత్రలపేర్లూ, సుటనల అనుక్రమణికి మినహాయిస్తే కావ్యంలో నవ్యత, వైవిధ్యం తగ్గిపోయింది. ఈ పరిస్థితిలో "శబ్దార్థ" పదాలని విస్తృతార్థాలలో వుపయోగించడం మానేశ. అర్థంలేని శబ్దానికి అందులోనూ రమణీయార్థ ప్రతిపాదకం కాని శబ్దానికి కావ్యత్వం ఎల్లాగని ప్రశ్నవచ్చింది రామణీయకత అన్నది దపుశ్కార జనక విషయ సంబద్ధం అయింది.

ఇదొక క్రమం.

ఈనాడు కావ్య ప్రయోజనానికి సంబంధించినంత వరకు మనం కస్త గంగాధరకారుడి మతాన్ని స్వీకరించలేము. రామణీయకత విషయంలోనూ భేదిస్తాం.

అలాగని కావ్యమీమాంస విషయంలో రసగంగాధర కారుడి వరకూ సాగిన దర్శల్ని, ఆలోచన క్రమాన్నీ విస్మరించలేము త్రోసిపుచ్చనూలేము. అవి కూడా దదివేకనే మన ఆలోచనలకు బలం లభిస్తుంది.

కావ్యానికి ఏది అందం? కావ్యరచనలో పాటించవలసిన గుణాలేవి? సరిహద్దు చవలసిన అవగుణాలు, దోషాలు ఏవి? మొదలైన వాని మీద పండితరాయలు పోదాహరణంగా ఎంతో వ్రాశాడు. నవ్య కవులకూ, రచయితలకూ, ఆ మీమాంస చాల పుపయోగకరము.

అనువాదం ఇంకా సరళంగా వుండివుంటే సంస్కృత జిజ్ఞాసరిదయం విశేషంగా లేని వారికికూడా బాగా ఉపయోగపడేది.

అస్తు.

ఇన్నూళ్ళ కిదొక ప్రయత్నం జరిగింది. అందుకే సంతోషించాలి.

—మహీధర రామమోహనరావు

పోటీపార్టీ వైఖరి

(శివపేజీ తరువాయి)

కాంగ్రెసులో చేరారు. పెద్దపెద్ద పెట్టుబడిదారీ వర్గాలతో సంబంధాలవల్ల పాత నాయకులు చాలామంది అవినీతి పరులయ్యారు. జాతీయోద్యమంతో ఎలాంటి సంబంధం లేని అనేకమంది కొత్తవారు కాంగ్రెసులో చేరారు" మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలతో కాంగ్రెసును సమానంగా గణించరాదని ఆయన హెచ్చరించారు. ఇ తేశాక భారత కమ్యూనిస్టు పార్టీ ముసాయిదా కార్యక్రమం కాంగ్రెస్‌లోని అనైక్య పెట్టుబడిదారీ వర్గ వైరుధ్యాలను, ప్రభుత్వ విధానాలను పేర్కొంది.

మూడోయిదా కార్యక్రమంలో ఇలా వుంది: "విధానాల పైన, ప్రభుత్వ దర్శలపైన విభేదాలు కాంగ్రెస్‌లో పెంపొందుతున్నాయి. ఉదాహరణకు - విదేశాల్గ ధానం, పోషిష్టు దేశాలనుండి సహాయం, విదేశగుత్తపెట్టుబడి దిగుమతికి షరతులు, వ్యాపారుల జాతీయకరణ. ధరల కంట్రోల్, ఆహార ధాన్యాల వర్తకాన్ని ప్రభుత్వమే నిర్వహించడం, భూసంస్కరణలను అమలుపరచడం - మొదలైన ఈ విషయాలపై విభేదాలున్నాయి. ఈ విభేదాలను అధారంచేసుకొని అభ్యుదయ, అభివృద్ధినిరోధక ధోరణులు వేర్వేరుగా రూపొందే క్రమంలో ఉన్నాయి "

మితవాదఅభివృద్ధి నిరోధకపార్టీల లోపల కూడా ఇలాటి పరిణామమే జరుగుతున్నదని మనకు చెప్పగలమా అజయ ఘోష్ వాక్యాలను అమోదించుతూ ఉంటాంకింద్రి శ్రీ నంబూద్రిపాద్ అయన చేసిన హెచ్చరికను మరచిపోయి ఈ పార్టీలో గూడ అలాంటి పరిణామమే కొనసాగుతూ వున్నదని అంటున్నారు.

వివేకం నుండి అవివేకానికి ఎంత సులభంగా అయిన జారిపోతున్నారు!

జనసంఘంతోను, స్వతంత్రపార్టీలతో మైత్రికి గల అవకాశాలను కొంత మినహాయింపులతోనే అనుకోండి) అన్వేషిస్తుండటం కూడా ఇలాంటిదే. జాతీయ స్వాతంత్ర్య పోరాటాన్ని వదలడం ద్వారా, వైప్రాయ కార్యక్రమాన్ని స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడానికి తగు ఏర్పాటు చేయడంద్వారా, కాంగ్రెస్ నాయకత్వం భారత అభ్యుదయ ప్రజాపక్షాన్ని ఇలా భాగాన్ని తనవైపు ఆకర్షించగల్గింది. అన్నివర్గాలకు విస్తరించిన విశాల ప్రజాపునాది కాంగ్రెస్ సంపాదించింది. కాని స్వతంత్ర, జనసంఘాలకుకూడా ఇలాంటి పునాదే వున్నదనే "మార్క్సిస్టు" నుగురించి మీ రేలా అంతగా వేస్తారు?

"కాంగ్రెస్‌లాగానే ద్వంద్వ స్వభావం" గలవని తనదీసిస్‌లో శ్రీ నంబూద్రిపాద్ ఇలపరదిన జనసంఘం, స్వతంత్ర పార్టీల స్వభావం ప్రస్తుత ఆహారసంక్షోభం సమయంలో స్పష్టంగా విదితమైంది. ప్రజలకు వ్యతిరేకంగా తిండిదొంగల పక్షాన అని విమర్శంగానూ నిలబడ్డాయి అగస్టు 3 వ తేదీన పికార్‌లో జరిగిన ఆర్.ఎస్.ఎస్. వరలోగో ల్వాల్కర్ మాట్లాడుతూ "ప్రస్తుత సంక్షోభంలో వర్తకాన్ని బలిపశువుగా తయారుచేస్తున్నారు" అని అన్నారు. గ్వాలియర్‌లో జరిగిన జనసంఘ సర్వసభ్య సమావేశం ఇలాంటి ధోరణిలోనే ఒక తీర్మానం చేసింది. రాజాజీ "వర్తకాన్ని" బలపరచుతూ, ప్రభుత్వ "భూ విధానాల" పై దాడి చేశారు. భూస్వామ్య విధానంపై ఆ విధానాలు దాడి చేస్తున్నాయనీ. అందుచే ప్రభుత్వమే నిజమైన నేరస్తురాలనీ రాజాజీ అన్నారు. (1964 అగస్టు 16 "స్వరాజ్య"లో).

ఉత్తరప్రదేశ్ బంద్ పోరాటంలో అగస్టు 18 న జనసంఘం, స్వతంత్రపార్టీలకు చెందిన వారు బహిరంగంగా దొంగనిల్వదారులతరపున నిలబడ్డారు: ప్రజాకార్యాచరణకు వ్యతిరేకంగా నిలబడ్డారు.

పెద పెద్ద భూస్వాములు, అత్యంత అభివృద్ధివిరోధకగుత్తవ్యాపారకుటుంబాలు అత్యంత అవినీతిపరులు, తమవర్గ హితానికు విడనాడిన మధ్యతరగతి వ్యక్తులు పాశ్చాత్య దాయాదార కార్యాలయాల చుట్టూ ఇతర పాశ్చాత్య కంబంద కేంద్రాల చుట్టూ తిరిగే వనికి మాలిన రకమూ- వీరందరితో కూడినదే స్వతంత్రపార్టీ యని కాస్త్రీయ. వాస్తవిక దృక్పథం గల వారెవరైనా గుర్తించగలరు.

జనసంఘం సామ్రాజ్యవాద అనుకూలమైనది భూస్వాములకు,వడ్డీవ్యాపారులకు,చీకటి బజారులో వ్యాపారంచేసే నూతన ధనికవ్యక్తులకు- మూఢాచారులను పాతధర్మాలను పునరుద్ధరించాలనేవారికి జనసంఘం ప్రాతినిధ్యం వహించుతూంది. అభివృద్ధికాముక వ్యక్తులపైన హింసను ప్రయోగించడానికి కట్టుబడిన మతదురహంకారులూ, పాసిస్టు ధోరణివ్యక్తులూ ఈ జనసంఘంలో ఉన్నారు.

అలాంటి స్పష్టమైన వాస్తవాన్ని చూడకుండా ఉండడం, వారితో మైత్రితో జరపడానికి గల అవకాశాలను చూడప్రారంభించడం, ఆ పార్టీలకు గౌరవమూ, బలమూ సమకూర్చడమే అవుతుంది.

సామాజిక విప్లవంకై పోరాడే కార్మికవర్గ పార్టీని అవమానపరచడమే అవుతుంది.

పొరపాటు : ప్రమాదకరం

జాతీయ ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేయడం పూర్వకాలపు సామ్రాజ్యవాద పరిపాలన వారసత్వాలను తుడిచి పెట్టడం, త్వరితంగా పరిశ్రమలను వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, నిరుద్యోగాన్ని రద్దు చేయడం, ప్రజాసికం జీవనస్థాయిని అదాయాలను పెంచడం, ప్రజల సాంస్కృతికపురోగతికి సహాయపడడం, దేశాన్ని, సౌభ్యవంతమైన భవిష్యత్తుకై ముందుకు కొనిపోవడం - మొదలైన సమస్యలను భారత దేశభక్తులు, ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్‌లోపల తప్పనిసరి అభివృద్ధినిరోధక శక్తులను, కాంగ్రెసు వెలుపల స్వతంత్ర పార్టీ, జనసంఘ పార్టీలుగా రూపొందిన శక్తులకూ వ్యతిరేకంగా ప్రజాతంత్ర, ఐక్య జాతీయాభివృద్ధిశక్తులను వీరు సుస్థిరంచేసుకోవాలి.

స్వతంత్ర, జనసంఘ పార్టీల మతాధీయ సిద్ధాంతాలను అ మో దించే వారిగా వర్ణించటం వారితో మైత్రికి అవకాశాలున్నాయని తలచటం పెద్దతప్పు. సామ్రాజ్యవాదులతో సహకరించే ఇజాబూర్జువా నాయకత్వం క్రింద బూర్జువా - భూస్వామ్య వర్గాలకూటమే భారతదేశ పాలకవర్గాలనడం ఎంత పెద్దతప్పో ఇదీ అంత తప్పే.

జాతీయ పునరుజ్జీవన ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రజాతంత్ర విప్లవం నెరవేర్చగల్గలంటే కార్మికవర్గ పార్టీ తాను వేడు పడిపోయినస్థితిని అతిక్